నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట



శనివారం 25 నవంబర్ 2023


# ఇదేనా పటాన్‌చెరులో..

# జరిగిన అభివృద్ధి..!

- ఎక్కడ చూసినా గతుకుల రోడ్లు.. పొంగి పొర్లుతున్న డ్రైనేజిలు.
- పదేండ్లలో డెవలప్ అయింది ఎమ్మెల్యే ఆయన కుటుంబం.
- ప్రజా సమస్యల పట్ల మహిపాల్ రెడ్డి కి చిత్తశుద్ధి లేదు.
- పటాన్ చెరు పట్టణ ప్రజలారా.
- ఒక్క సారి నాకు అవకాశం ఇవ్వండి.
- ఆదర్శ పట్టణంగా అభివృద్ధి చేస్తా.
- నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తా.
- పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్.
- ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు రాంజీగౌతమ్.









పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే గతుకుల రోడ్లు పొంగిపోర్లుతున్న డ్రైనేజీలతో పటాన్ చెరు పట్టణాన్ని అస్తవ్యస్తంగా మార్చారని, పదేండ్ల పాలనలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి ఇదేనా అని పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రశ్నించారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలో పలు కాలనిలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నామని ప్రజల్ని మభ్యపెడుతున్న ఎమ్మెల్యే తన సొంత పట్టణానికి చేసిన అభివృద్ధి శూన్యమని ధ్వజమెత్తారు. ప్రజల అవకాశం ఇచ్చిన 10 ఏళ్లలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు మాత్రమే వేల కోట్లకు డెవలప్ అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై ప్రజలకు కావలసిన మౌలిక వసతుల అభివృద్ధి కల్పన పై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సొంత ఊర్లో ఏ గల్లికి ఏ వాడకి వెళ్ళిన మహిపాల్ రెడ్డి ఫెయిల్యూర్ స్పష్టంగా కనిపిస్తుందని తెలియచేశారు. పటాన్ చెరు ప్రజలు మహిపాల్ రెడ్డి పాలనపై ఆయన కుటుంబం చేసిన అవినీతి అక్రమాలపై విసిగి వేసారి ఉన్నారని వెల్లడించారు. డబ్బుందన్న అహంకారంతో ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టి గెలవాలని చూస్తున్న మహిపాల్ రెడ్డికి పటాన్ చెరు ప్రజలు గట్టి బుద్ధి చెప్పడానికి సిద్ధమయ్యారని స్పష్టం చేశారు.

పటాన్చెరు డివిజన్ ప్రజలంతా తనపై నమ్మకం ఉంచి ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీఎస్పీ పార్టీకి ఓటేసి తన ఎమ్మెల్యేగా గెలిపిస్తే పటాన్ చెరు పట్టణాన్ని తెలంగాణలోనే ఆదర్శ పట్టణంగా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. పటాన్చెరు పట్టణంలోని నిరుద్యోగుల కోసం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి ఉపాధి కల్పనకి కృషి చేస్తానన్నారు. దానికి తోడు తన అక్క చెల్లెలు అయిన మహిళల కోసం ఎమ్మెల్యే నిధుల నుంచి 10 శాతం మహిళా సాధికారిత కోసం ఖర్చు చేసి మహిళలని ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో పని చేస్తానన్నారు. వర్షాకాలం వస్తే పటాన్ చెరు పట్టణంలో చాలా కాలనీలు చిన్నపాటి వర్షానికే ముంపుకు గురయి చెరువులను తలపిస్తున్నాయని తాను అధికారంలోకి రాగానే పూర్తిగా ప్రజలకు ముంపు బాధలను పూర్తిగా నివారిస్తానని తెలిపారు. ప్రతి కాలనీలో రోడ్లు అంతర్గత డ్రైనేజీలను అభివృద్ధి చేయడంతో పాటు పార్కులను అభివృద్ధి చేసి పటాన్ చెరు పట్టణాన్ని సుందర పరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. పటాన్ చెరు పట్టణ ప్రజలంతా నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీకి మద్దతు ఇచ్చి ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, కాలనీ వాసులు, యువజన సంఘాలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి.

### ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ జనరల్ అబ్జర్వర్లు.






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికలలో పోలింగ్ అతి కీలకమైనందున ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. జిల్లా లోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలించడానికి నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికలసాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్ కుమార్, నజీమ్ జై ఖాన్ లు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగలుగుతారన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు నుండే తమ పనులు ప్రారంభమైతాయని, పోలింగ్ రోజున నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలంచాలని తెలిపారు. ఈ.వి.ఎం లను ఎలా అమరుస్తున్నది పరిశీలించాలన్నారు.

## నిఖార్సైన పాలనకు పట్టం కడదాం..!

–బహుజనులు ఏకం కావాలి

– బిఎస్పి అభ్యర్థి గాదగోని చక్రధర్ గౌడ్




వివరాలు 5లో

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కొల్లాపూర్ ఇండిపెండెంట్ అభ్యర్థి బర్రెలక్క కర్నే శిరీషా

## • కొల్లాపూర్‌లో బర్కెలక్కను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారా! ప్రజాస్వామ్యాన్ని ఓడిస్తారా!!

## • విజిల్ శబ్దంతో దద్దరిల్లిపోతున్న కొల్లాపూర్ నియోజకవర్గం • యావత్తు దేశం చూపు కొల్లాపూర్ ఏన్నికలమీదే.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అది మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గం. ఈ కొల్లాపూర్ నియోజక వర్గంకు గత ఐదు దశాబ్దా లుగానే మామిడి పండ్ల ఉత్పత్తికి,తియ్యని పండ్లకు ఎంతో పేరుగాంచిన ప్రాంతం. అంతేగాక ఈ ని యోజకవర్గంలోనే సిం గోటం ప్రాంతంకూడ సం తకు ఎంతో పేరు ఉంది. గతంలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రాంతాలు అన్నలు సంచరించే ప్రధాన ప్రాంతాలుగా ఎంతో పేరుగాంచింది. గతంలో ఈ నియోజకవర్గంలోని సింగోటం సంతకుకూడ ఎంతో పేరు ఉంది. ఇలాంటి నియోజకవర్గంనుంచి చదువుకున్న ఓ నిరుద్యోగి,నిరుద్యోగుల తరపున ఏన్నికల్లో పోటీచేసేందుకు ఆకస్మాత్తుగా తగిన నిర్ణయం తీసుకున్న కర్నే శిరీషా అలియాస్ బర్రెలక్కా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏన్నికలబరిలో నిలవడంతో, ఇక్కడినుంచి ఏన్నికల్లో పోటీచేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల అనుచరులు బర్రెలక్కాను బెదిరింపులకు గురిచేయడం,ఆమె తమ్ముడిమీద దాడికి పాల్పడడం,భయందోళనకు గురిచేయడంవంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో బర్రెలక్కా తన గోడును సోషల్ మీడియాకు చెప్పుకుంది. ఇంకేముంది సోషల్ మీడియా ఆమెను అక్కున చేర్చుకుని,ఆమెకు పూర్తిగా అండగా నిలిచింది. దీంతో ఒక్కసారిగా బర్రెలక్కా పేరు,ప్రతిష్టలు కేవలం కొల్లాపూర్‌వరకుకాదుసుమా తెలుగు రాష్ట్రాలు దాటి,భారతదేశంతోపాటు విదేశాలకుసైతం పాకిపోయింది. నిరుద్యోగి అయిన బర్రెలక్కా చేస్తున్న పోరాటానికి తాముసైతం అండగా నిలుస్తామంటూ ఒక్కొక్కరు వానర సైన్యంగా వివిధ ప్రాంతాలనుంచి తమ తమ వాహనాల్లో కొల్లాపూర్‌కు బయలుదేరారు. అంతేగాక అక్కడే ఉండి, బర్రెలక్కాతోకల్సి ఏన్నికల ప్రచారంలో పాల్గొని నియోజకవర్గం ప్రజలతోకల్సి ఓటర్లను ఓదార్చి,త్వరలో జరిగే ఏన్నికల్లో విజిల్ గుర్తుకే ఓటువేసి గెలిపించాలంటూ అభ్యర్థిస్తున్నారు. “ఇంతింతై వటుడింతింతై” అనే చందంగా బర్రెలక్కాకు మద్ధతు ఇచ్చేవారి సంఖ్య దావానలలంగా పెరిగిపోయింది. సోషల్ మీడియా,యూ ట్యూబ్, నిరుద్యోగులు,ఆత్మీయులు,అంతర్జాతీయ,జాతీయ,రాష్ట్ర లాయర్లు,మాజీ మంత్రి,మాజీ ఐ.ఏ.ఎస్.,ఐ.పి.ఎస్. అధికారులు,సినీ ప్రముఖులు,మీడియా ,సినీ,సెలబ్రిటీలు ,కుల సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు,వ్యాపారులు, మహిళలు,యువతి,యువకులు,వివిధ రంగాల కళాకారులు తదితరులు తరలివచ్చి బర్రెలక్కాకు బ్రహ్మరథం పట్టారు. ప్రస్తుతం కొల్లాపూర్ నియోజకవర్గం అంతా విజిల్ శబ్దంతో మారుమ్రోగుతుంది. కొల్లాపూర్‌లో మానవతావాదులను రంగంలోకి దింపిన ఘనతమాత్రం బర్రెలక్కాకే దక్కింది. భారతదేశం ప్రజాస్వామ్య దేశం అని భారత రాజ్యాంగంలో లిఖించబడింది. అయితే గత ఐదు దశాబ్దాలుగా ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఎంతో విలువ ఉనప్పటికి, అప్పట్లోనే రాజకీయ పార్టీలు ఓటర్లకు చిన్నపాటి తాయిలాలు చూయించి,ఓట్లును దండుకునేవారు. అయితే రాను రాను ఈ తాయిలాలు ఏస్థాయికి ఏదిగిందటే..... ఒక్క ఓటుకు ఏకంగా పదివేలవరకుకూడ డిమాండ్ వచ్చిన సంఘటనలు గతంలో చోటుచేసుకున్నట్లు తీవ్ర విమర్శలు వినవచ్చాయి. ప్రతిసారి జరిగే ఏన్నికల్లో ఏన్నికల కమీషన్, ఓటర్లకు ఓటు విలువను తెలుసుకో,మీ ఓటును పూర్తిగా సద్వినియోగం చేసుకోమంటూ ప్రజల్లో తగిన చైతన్యంను తీసుకువచ్చేవారు. అయితే ఈ చైతన్యంను ఓటర్లు పెద్దగా పట్టించుకోకుండ,ఏవరు ఓటుకు డబ్బు,మద్యం ఇస్తారో,వారికే తమ విలువైన ఓటును వేస్తామనడం,అంతేగాక,తాయిలాలు ఇచ్చేవారు,ఓటర్లతో భగవంతుడిమీద, ఓటర్ తల్లిదండ్రులమీద,గ్రామ దేవతల సాక్షిగా ప్రమాణం చేయించి, వారికి తాయిలాలు ఇచ్చి,వారి ఓట్లను దండుకుని,ఏన్నికల్లో నెగ్గేవారు. అంతేగాక మరికొన్ని పార్టీల నేతలు ఏకంగా ఒక ప్రాంతంలోనున్న ఓటర్ల పేర్లను తమకు అనుకూలంగానున్న ప్రాంతంలోని పోలింగ్ బూత్‌లలోకి అక్రమంగా నమోదు చేయించడం, చచ్చి పోయిన ఓటర్లు,ఇతర ప్రాంతాలకు వలసగా వెళ్ళిన వారి పేర్లతోకూడ దొంగ ఓట్లను వేసికూడ ఏన్నికల్లో నెగ్గే సంఘటనలుకూడ చోటుచేసుకున్నాయి. ఇలాంటి సంఘటనలు గత కొన్ని దశాబ్దాలుగా ఏన్నికల సమయంలో చోటుచేసుకుంటున్నాయన్నది జగమెరిగిన సత్యం. మొత్తానికి తెలుగు రాష్ట్రాల్లో ఏన్నికలు వచ్చాయంటేచాలు ఒక ఇందులో కొంత మందికి పండుగే అవుతుంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఓటు విలువను డబ్బు,మద్యంకు,ఇతర తాయిలాలకు తాకట్టుపెట్టి, ఓటు విలువను అవహేళన చేస్తున్నారు. ఈవిషయం గురించి ఏన్నికల కమీషన్ అధికారులకు తెలిసినా తమకేమిపట్టనట్లుగా వ్యవహారిస్తుందనే విమర్శలు స్థానిక ప్రజల్లో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అదే ఉత్తరాది రాష్ట్రాల్లో ఓటుకు ఇంత భారీగా ఆఫర్లు ఉండవు. ఎం.పి. పదవికి పోటీచేసే అభ్యర్థి కేవలం ఓ కోటినుంచి పది కోట్లలోపు ఖర్చు పెడితే అదే చాలా భారమని ఉత్తరాది పార్టీకి చెందిన నేతలు చెబుతారు. అదే ఏమ్మెల్యే పదవికి అయితే ఒకటినుంచి రెండు కోట్లు ఖర్చు చేస్తే ఏన్నికల్లో గెలవచ్చంటున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో అయితే డబ్బును నీళ్ళలాగే ఏమ్మెల్యే సీటుకోసం కోట్ల రూపాయలను కుమ్మరిస్తున్నారు. ఇక శివారు ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు అధికంగా ధర పలుకుతుండడంతో, ఇక్కడి ప్రాంతంనుంచి ఏమ్మెల్యే పదవికోసం పోటీచేసే అభ్యర్థులు పోటాపోటీగా సుమారు 10కోట్లనుంచి 50 కోట్లవరకు,పోటీ అతి భయంకరంగా ఉంటే,100కోట్లవరకుసైతం డబ్బులు ఖర్చు చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు వెనుకడుగు వేయడంలేదు. దీనికితోడు ఏన్నికల్లో ఓ పార్టీకి చెందిన అభ్యర్థులు గెలుస్తారో,వీటిమీదకూడ బెట్టింగ్‌లుకూడ భారీ ఏత్తున కొనసాగుతుంటాయి.

### కొల్లాపూర్‌లో ప్రజాస్వామ్యానికి పట్టం కట్టి-బర్రెలక్కా అలియాస్ కర్నే శిరీషాను గెలిపిస్తారా..... ఓడిస్తారా.....?

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గంనుంచి నిరుద్యోగి అయిన కర్నే శిరీషా అలియాస్ బర్రెలక్కా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీ చేస్తున్న విషయం యావత్తు దేశానికి తెలిసిందే. ఏంత చదివిన ప్రభుత్వ ఉద్యోగం రాదంటూ,కనీసం బర్రెలు తెచ్చుకుని పాలు అమ్ముకుంటైనా బ్రతుకుదాం అనే ఆలోచననుంచి ,ఏకంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీ చేసేందుకు ఆరంగేట్రం చేసిన బర్రెలక్కా అలియాస్ కర్నే శిరీషాకు ఓటువేసి, ప్రజాస్వామ్యం-ఓటు విలువను కాపాడుతారా! లేకపోతే తమ ఓటును డబ్బు,మద్యంకు,తాయిలా ప్రలోభాలకులోనై ఆమెను ఓడించి, కొల్లాపూర్ పేరు,ప్రతిష్టలను మంటగలుపుతారా! అనే ప్రశ్న యావత్తు దేశమంతటా వినవస్తోంది. దేశంలో ఇంకా మానవత్వం కొంతమేరకు బతికే ఉందనడానికి సాక్ష్యం బర్రెలక్కా అలియాస్ కర్నే శిరీషాయే.

## ఉచిత విద్యా నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిచడమే విద్యార్థుల రాజకీయపార్టీ లక్ష్యం : నర్రా సుఖేందర్ రెడ్డి

రాష్ట్రంలోని విద్యార్థులందరికి ఉచిత విద్యా, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిచడం, ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా విద్యార్థుల రాజకీయ పార్టీ ఏర్పాటు చేసినట్టు ఉప్పల్ నియోజకవర్గం విద్యార్దుల రాజకీయపార్టీ అభ్యర్థి నర్రా సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యార్ధుల, నిరుద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృఎష్టికి తీసుకువచ్చి పరిక్షరామే ద్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్ధుల రాజకీయపార్టీ 65 స్థానాల్లో పోటీ చేస్తున్నమని ఆయన తెలిపారు. తమ పార్టీ అధికారంలో వచ్చిన మోదటి రోజే నుంచే రెండు లక్షల ఆరవై వేల ఉద్యోగాలు, ప్రతి రైతుకు నెలకు మూడు వేల రూపాయల నగదు బదిలీ, రైతులు వండించిన పంటలకు మర్కెట్లో గిట్టుబాటు ధర కల్పిచడం, నిరుద్యోగులకు ఉపాది కోసం పరిశ్రమల స్థాపన వంటి ఎన్నో పథకాలతో విద్యార్థుల రాజకీయపార్టీ ముందుకు వచ్చిందని అన్నారు. అలాగే తనకు ఉప్పల్



నియోజకవర్గంలో విశేష స్పందన వస్తుందని యువత, విద్యార్థులు, నిరుద్యోగులందరు తమవెంటే నడుస్తున్నరని తెలిపారు. విద్యార్ధి, నిరుద్యోగుల సమస్యలు పరిక్షరం అయ్యే వరకు తమ పార్టీ పోరాడుతుందని సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మీర్పేట్ హెచిబి కాలనీ డివిజన్ పరిధిలోని క్రిష్ణనగర్ కాలనీలో పార్టీ నాయకులు, విద్యార్థులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాటుర్తుకు ఓటువేయాలని కరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




అడిక్‌మెట్ వడ్డెరబస్తీ వాసులు ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముఠాగోపాల్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు-
**ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## టోలిచౌకిలోని పార్టీ కార్యాలయంలో పాల్గొని ప్రసంగించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శుక్రవారం టోలిచౌకిలోని యూసుఫ్ టెక్రి మసీద్ ప్రాంగణంలోగల నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏన్నికల్లో పార్టీ నేతలు,బస్తీ సంఘాలవారు,పార్టీ కార్యకర్తలందరు సమిష్టిగాకల్సి,ఏన్నికల్లో కార్వాన్‌లో మజ్లీస్ పార్టీ గెలుపుకు పాటుపడాలని ఆయన కోరారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో వరల్డ్ ఆంటీబయోటిక్స్ ఆవేర్‌నెస్ వీక్ ర్యాలీని ప్రారంభించిన డా. బి. నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ యాంటిబయోటిక్స్ అవగాహన వీక్ ర్యాలీని శుక్రవారం ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ వీక్ ర్యాలీలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.,మైక్రోబయోలాజీ శాఖ,విద్యార్థులు,పారామెడికల్ సిబ్బంది,ఇతర సిబ్బంది పాల్గొని జెండా పట్టుకుని ర్యాలీ నిర్వహించారు.



విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌పై శ్రీమద్విరాట్‌పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 415వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మెన్ జూలూరుగౌరీశంకర్,తంగెళ్ళపల్లి రమేశ్ యూఎస్‌ఏ,పొలాస గురుమూర్తి యూకే,విశ్వకమర్మఫౌండేషన్ సభ్యులు-సంకోజు రాఘవేందర్,కన్నెకంటి వెంకటరమణ,చింతోజు మాధవరావు, కొలనూరు శ్రీనివాసాచారి,తాడూరి శ్రీనివాసాచారి,డా.నరేందర్,జితేందర్,రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

సూర్య

శనివారం 25
నవంబర్ 2023

# కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షునిగా ఆంజనేయులు గౌడ్ నియామకం

## : కృతజ్ఞతలు తెలిపిన ఉప సర్పంచ్ల అధ్యక్షులు అశోక్ గౌడ్

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ డిసిసి మెదక్ జిల్లా అధ్యక్షునిగా రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ను పార్టీ అధిష్టానం నియమించడంతో నర్సాపూర్ మండలం ఉప సర్పంచ్ ల అధ్యక్షుడు అశోక్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ . ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఎంతో పాత్ర పోషించడంతో పాటు కాంగ్రెస్ పార్టీలో నికాస్ అయిన వ్యక్తిగా తనదైన శైలిలో పార్టీ కోసం పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల తరపున వీర సైనికులుగా పోరాడిన వ్యక్తి రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ పదవి నియమించడంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది నాయకులు పార్టీలు మారుతారు కానీ ఆంజనేయులు గౌడ్ కేవలం కాంగ్రెస్ పార్టీ కుటుంబం లాగానే పనిచేస్తూ సైనికునిలా ప్రజల గుండెల్లో చెదరని నాయకునిలా ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆంజనేయులు గౌడ్ పనికి తగ్గ గౌరవం



ఇచ్చినందుకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్, మహేష్ గౌడ్, వీరస్వామి గౌడ్, సలీం, నర్సింలు గౌడ్ ఉన్నారు.

# బిఆర్ఎస్ బిజెపి జుట మాటలు నమ్మొద్దు

**-దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



రాయపోల్, మేజర్ న్యూస్ : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిన నాయకులు గ్రామాల్లోకి ఓట్ల కోసం బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులను వస్తే వారిని నిలదీయాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. రాయపోల్ మండలం లోని చిన్న మాసాన్ పల్లి, చిన్న ఆరేపల్లి, అనాజీపూర్, పెద్ద ఆరేపల్లి , లింగారెడ్డిపల్లి, ముంగాజిపల్లి, రామ్ సాగర్ కొత్తపల్లి రాయపోల్ గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం ఆత్మగౌరవాన్ని సిద్దిపేట నాయకులకు తాకట్టు పెట్టే నాయకులు కావాలా అభివృద్ధి చేసే నాయకులు కావాలా తేల్చుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలు గ్రామాల్లో కనబడుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన 9 సంవత్సరాల పాలనలో దుబ్బాక నియోజకవర్గం లో అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుపడిందని విమర్శించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా రెండుసార్లు గెలిచి దుబ్బాక నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశాడని అన్నారు. గ్రామాలలో ఉదయం లేవగానే పాలు దొరకై గాని విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా మందు దొరుకుతుందని ఆయన అన్నారు.విద్యార్థులకు నోటిఫికేషన్లు ఇవ్వని ప్రభుత్వం విద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఆయన మండిపడ్డారు. నవంబర్ 30 న చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ఇచ్చిన హామీలను మర్చిపోయాడని రైతులకు రెండెడ్లు బండి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి దుబ్బాకలో అభివృద్ధి చేస్తానని ప్రజలను మోసం చేస్తారని పేర్కొన్నారు.మోసపూరిత మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. దుబ్బాకలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని భయంతో కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో కమిషన్లతో వాళ్ళ కుటుంబాలు బాగుపడ్డాయి తప్ప ప్రజలు బాగుపడ్డ దాఖలు లేవన్నారు. ముత్యం రెడ్డి కొడుకుగా ప్రజలకు మాటిస్తూ గుడిసె లేని గ్రామాలను చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఆరు గ్యారంటీల పథకాల గురించి ప్రజలకు గ్రామంలో పర్యటించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి - ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

- **నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే**
- **డబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా..శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ**
- **జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల**



సిద్ధిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే - మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల అన్నారు. శుక్రవారం సిద్ధిపేట ప్రెస్ క్లబ్ లో 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి - ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల, కార్యదర్శి ఖదిజ్ఞాసి సుధాకర్, స్వతంత్ర అభ్యర్థి గువ్వల సంతోష్ కుమార్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సదర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ, నిలువరిస్తూ జైభారత్ గత పదిహేనేళ్లుగా జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ద్వారా విస్తృతమైన ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్ మాట్లాడుతూ నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే- భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతెంందని హెచ్చరించారు. జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి చొడవరపు వంశీ మాట్లాడుతూ నోటుకి ఐదేళ్ల భవిష్యత్తుని అమ్మిన మనిషి శవంతో సమానం - నాయకులు పోస్తున్న మద్యానికీ, పడేస్తున్న నోటుకీ ఓటుని అమ్ముకుంటున్నందుకు సిగ్గులేదా అని ఓటర్లని పదునుగా ప్రశ్నిస్తూ లక్షలాది పోస్టర్లద్వారా, ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఓటర్లను జైభారత్ జాగృతం చేస్తుందని అన్నారు. జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని అన్నారు. ఈ సంధర్భంగా స్వతంత్ర అభ్యర్థి గువ్వల సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో వోటర్లు తమ ఓట్లను డబ్బుకి మద్యానికి కాకుండా మంచి వ్యక్తులను ఎన్నుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు.అనంతరం పట్టణంలో పలు చోట్ల ఫాంప్లెట్స్ ను పంచడం, పోస్టర్లను అతికించడం జరిగిందని తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల ఇంటిటా ప్రచారం



నర్సాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఖుజీరంపేట గ్రామంలో శుక్రవారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి కి మద్దతుగా మండల నాయకులు ఆయా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎన్నికల్లో మెనీ ఫెస్టోను ప్రజలకు క్లుప్తంగా వివరించి కారు గుర్తుకు ఓటేసి సునీత రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయికోటి లింగం పట్లోళ్ల విద్య సాగర్ ,శ్రీనివాస్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ 8 వార్డులో జోరుగా ఇంటింటి ప్రచారం

## మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్

తూప్రాన్:మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ 8వ వార్డు లో ఆ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, లావణ్య దుర్గారెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని ఇతర పార్టీల వారు చెప్పే మాయమాటలు నమ్మొద్దు అన్నారు. మన గజ్వేల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సంక్షేమ పథకాలను జనాల్లోకి తీసుకెళ్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అమృత రావు, పరశురాములు,



నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నర్సాపూర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, నర్సాపూర్ నియోజకవర్గము అభివృద్ధి చెందాలంటే బిజెపి బలపరిచిన మురళి యాదవ్ గారిని బారి మెజార్టీతో గెలిపించాలని మండల బిజెపి నాయకులు శుక్రవారం నాడు ఆయా గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే స్థానికంగా ఉండే మురళి యాదవ్ గారిని గెలిపించాలని వారు గడపగడపకు తిరుగుతూ బిజెపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్, అశోక్ , విష్ణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం రోజున త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్కటూర్ ఎల్లుపల్లి, మిట్టపల్లి, గ్రామాలలో త్రీటౌన్ సీఐ భాను ప్రకాష్, ఎస్ఐ, కేంద్ర బలగాల అధికారులు సిబ్బంది, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహినీచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తి కి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపినారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేద డయల్ 100 కాల్ చేయాలని చేసి సూచించారు. మద్యానికి డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, నచ్చిన మెచ్చిన అభ్యర్ధికి నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరిగినదని అన్నారు.పోలింగ్ జరిగే రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన అడ్డుకోవద్దని ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చని నచ్చిన మెచ్చిన వ్యక్తికి ఓటు వేయండి కానీ ప్రచారాన్ని మాత్రం అడ్డుకోవద్దని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ యాప్ ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని ఫోటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు సిపి శ్వేత

సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : పోలింగ్ కు 48 గంటల ముందు రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ సంక్లిప్త సందేశాలు ఎస్ఎంఎస్ లు, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ సందేశాలు పంపిస్తూ, ఎన్నికల ప్రవర్తన నియమావళి ,ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సిపి శ్వేత శుక్రవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించిన సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ పై అభ్యంతరమైన పోస్టులు పెట్టే వారి వివరాలను వెంటనే సిద్దిపేట కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667306, మరియు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. పోలింగ్ 48 గంటల ముందు ఎవరు కూడా ఎలాంటి రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించకూడదు, అలా పంపించిన వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఐపీసీ మరియు ఖీఖ యాక్ట్ 1951, ఎన్నికల ప్రవర్తన నియమాలు 1961 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా శాంతియుతంగా ఫ్రీ అండ్ ఫెయిర్ నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సమిష్టి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.



# ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ను మరోసారి గెలిపించుకుందాం : . అభివృద్ధి చేసుకుందాం

## చిన్నచెల్మెడలో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



మునిపల్లి, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ను మరోసారి గెలిపించుకుందాం.. అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కు మద్దతుగా శుక్రవారం నాడు మండల పరిధిలోని చిన్నచెల్మెడ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయభాస్కర్, ఎంపిటిసి రాజశేఖర్ లు మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలకుల హయాంలో పల్లెలు అభివృద్ధికి నోచుకోలేదని గుర్తు చేశారు. కానీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నుంచి పల్లెలకు సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే అందోలు ఎమ్మెల్యే చంటి కిరణ్ సహకారంతో గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. అందుకు గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన చండీ క్రాంతి కిరణ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్, బీఆర్ఎస్ మార్కెట్ కమిటీ డైరక్టర్ మొగులయ్య, నాయకులు పెద్ది వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండలంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం

- 8చెక్ డ్యాములు 62 కోట్లతో నిర్మించి మండలాన్ని సస్యశ్యామలం చేసాం
- సతీష్ కుమార్ కు మద్దతుగా వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సతీష్ కుమార్ కే మా మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేసిన అలీ నగర్ ప్రజలు



కోహెడ మేజర్ న్యూస్:కోహెడ మండలం తంగళ్ళపల్లి, కూరెళ్ళ, ధర్మసాగర్ పల్లి, వెంకటేశ్వర్ల పల్లి, అనుబంధ గ్రామం షేర్ అలీఖాన్ నగర్ లలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు సతీష్ కుమార్ కు మంగళ హారతులతో, కోలాటాలతో, బతుకమ్మలు, బోనాలతో, డప్పుచప్పులతో ఘన స్వాగతం పలికారు. బొట్టు పెట్టి ,పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో మోయతుమ్మెద వాగు, ఎల్లమ్మవాగు, పిల్లివాగు లపై 8 చెక్ డ్యాములు 62 కోట్ల వ్యయంతో నిర్మించి నీటిని నిల్వ చేసుకోవడం వల్ల కోహెడ మండలంలో వేల ఎకరాలు సస్యశ్యామలమై పచ్చని పంటలు పండుతున్నాయని, సింగరాయ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 0.5 టీఎంసీ నుండి 1.0 టిఎంసిగా పెంచామని అందుకు 5 కోట్లు వెచ్చించామని, కోహెడ మండల వరప్రదాయని నిజాం కాలంనాటి శనిగరం ప్రాజెక్టుకు మరమ్మతుల కోసం 23 కోట్లు కేటాయించామని, కోహెడ పోలీస్ స్టేషన్ శాశ్వత భవనం 2 కోట్లతో నిర్మించామని, తంగళ్ళపల్లి గ్రామ అభివృద్ధి, సంక్షేమానికై ఇప్పటివరకు 44.29 కోట్లు కేటాయించానని, కూరెళ్ళ గ్రామానికి 34.51 కోట్లు, నూతన గ్రామపంచాయతీ ధర్మసాగర్ పల్లికి 7.98 కోట్లు, వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి 8.91 కోట్లు కేటాయించి అభివృద్ధి చేశామని, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, బిటి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు, గ్రామపంచాయతీ లకు ట్రాక్టర్ల కొనుగోలు, డంపింగ్ యార్డ్ స్మశానవాటిక, హరితహారం, పల్లెప్రకృతి వనం, అవెన్యూ ప్లాంటేషన్, గ్రామాలలో చెట్ల పెంపకం కోసం నర్సరీ, కూలిపోయిన ఇండ్ల శిథిలాల తొలగింపు, తడి చెత్త పొడి చెత్త సేకరణ, గ్రామపంచాయతీ వర్కర్ల జీతాలు, సోక్ పిట్ల నిర్మాణం, కరెంటు పోల్స్ వైర్ల బిగింపు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మరుగుదొడ్ల నిర్మాణం, మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటల మరమ్మత్తులు, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, శ్రీనిధి లోన్లు, కేసీఆర్ కిట్లు, అంగన్వాడీ కేంద్రం నిర్వహణ కోసం నిధులు, తెల్ల రేషన్ కార్డుల ద్వారా రేషన్ బియ్యం, చేప పిల్లల పంపిణీ, గొర్రెల పంపిణీ, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య ఖర్చుల కోసం నిధులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ వివిధ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని, అలాగే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల సహకారంతో 9076 కోట్లతో అభివృద్ధి చేశానని మున్ముందు బృహత్తరమైన ప్రణాళికలతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని, ఈవీఎం మిషన్ పై కారు గుర్తు నాలుగో నెంబర్ పై ఉంటుందని తెలిపారు. సతీష్ కుమార్ కు మద్దతుగా కోహెడ మండలం తంగళ్ళపల్లి, కూరెళ్ళ, వెంకటేశ్వర్ల పల్లి, ధర్మసాగర్ పల్లి నుండి సుమారు 60 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి సతీష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.సతీష్ కుమార్ వెంకటేశ్వర్లపల్లి అలాగే అనుబంధ గ్రామం షేర్ అలీ నగర్ లకు ఎన్నికల ప్రచారానికి వర్షంలోనే వెళ్లారు అయినా ప్రజలందరూ తమ అభిమాన నాయకుని రాక కోసం గొడుగులతో, కవర్లు పట్టుకొని ఎదురుచూసి ఆయనకు ఘన స్వాగతం పలికారు సతీష్ కుమార్ వర్షంలోనే ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు, అభివృద్ధిని చూసి మళ్లీ తనను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ జై కేసీఆర్, జై తెలంగాణ, జై సతీష్ కుమార్, మేమంతా మీ వెంటే అని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, ఏఎంసీ చైర్మన్ ఇప్పారపు జ్యోతి శ్రీకాంత్, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆవుల మహేందర్, జాలిగం శంకర్, యువత నాయకులు తిప్పారం అనిల్, తిప్పరపు నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులువట్టిపెల్లి రవీందర్ రెడ్డి, పోలవేణి కుమారస్వామి,బద్దంగణేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ లింగారెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యోజకవర్గంలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఓటమి భయం మొదలైందని నర్సాపూర్ లో ఓటమి భయంతోనే బిఆర్ఎస్ నాయకులు తండాలలో విచ్చలవిడిగా డబ్బులు, మద్యం పంచి ఓట్లు పొందాలని బిఆర్ఎస్ నాయకులు కుట్ర పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ప్రజల స్పందనను చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని ఎన్ని కుట్రలు చేసినా నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న ఆంజనేయులుగౌడ్‌ను గుర్తించి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవినీ కట్ట పెట్టడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు , నాయకులు కాంగ్రెస్ లో చేరాలని చూస్తున్నారని కాంగ్రెస్ లో చేరాలనుకునే వారిపై మంత్రి హరీష్ రావు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నిన మెదక్ జిల్లాలో మెదక్ , నర్సాపూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ఆయన తెలిపారు. తనకు మెదక్ జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆంజనేయులు గౌడ్ తెలిపారు

# అధికార పార్టీలో లుకలుకలు..

**ఒకే పార్టీ ఒకే ఊరు మూడు గ్రూపులు. ! ముడుపుల కోసం ముఖాలు ఎడాపడ**

కొండాపూర్ మేజర్ న్యూస్: అధికార పార్టీ బీఆర్ఎస్ లో ప్రజా ప్రతినిధులకు,కార్యకర్తలకు సమన్వయం లేకుండా పోయినట్లు కనిపిస్తుంది. అభ్యర్థి గెలుపు కోసం పాటుపడకుండా పైసల కోసం ముఖాలు ఎడాపెడ పెట్టుకుంటూ అలుగుతున్నరు. ఒక్కో గ్రామంలో మూడు గ్రూపులుగా ఏర్పడి ప్రచారంలో ఎవరి బలం, ఎవరి బలగం ఎవరు చెప్తే ఓట్లు వస్తాయో చూద్దాం మనసులోనే అనుకుంటూ ప్రచారాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్, ఎంపీటీసీ ముగ్గురి క్యాడర్ వేరువేరుగా ఏర్పడి పార్టీ ఇచ్చే ముడుపులు( డబ్బులు) ఒకరికి ఇస్తే ఇద్దరు క్యాడర్,కార్యకర్తలతో కలిసి పార్టీ దిశ నిర్దేశాలను ప్రజలో తప్పుదోవ పట్టిస్తున్నారు, పార్టీ ప్రచారంలోని కొన్ని గ్రామాల్లో బహిరంగంగా డబ్బుల కోసం నీ పెత్తనం ఏందని వాగ్వీ దానానికి దిగారు, పార్టీలోనే సఖ్యత లేనప్పుడు ప్రజలు ఎట్లా నమ్ముతారని గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇలా అయితే బిఆర్ఎస్ పార్టీకి గడ్డు కాలమే అని ప్రజలు అనుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన చేపట్టాలి

**–డీఆర్డీఓ జయదేవ్ ఆర్య సూచన**



బెజ్జంకి, సూర్యన్యూస్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లను త్వరితగతిన చేపట్టాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్య సూచించారు.శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్,దాచారం,గుగ్గిల్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీఓ జయదేవ్ ఆర్య అకస్మికంగా సందర్శించి కొనుగోలు కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు.కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలను త్వరగా టాబ్ ఎంట్రీ చేసి రైతులకు సహకరించాలని సూచించారు.జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విద్యాసాగర్,ఏపీడీ ఓబులేసు,సీసీలు పద్మ,తిరుపతి,అయా గ్రామాల వీఓఏలు పద్మ,లావణ్య పాల్గొన్నారు.

# నిఖార్సైన పాలనకు పట్టం కడదాం..!

**–బహుజనులు ఏకం కావాలి**

**– బిఎస్పి అభ్యర్థి గాదగోని చక్రధర్ గౌడ్**



బహుజనులు ఏకమై అరాచక పాలనను వీడి నిఖార్సైన పాలనకు పట్టం కట్టాలని సిద్దిపేట శాసనసభ బిఎస్పి అభ్యర్థి గాదగోని చక్రధర్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన చిన్నకోడూర్ తో పాటు మాచాపూర్, మెట్టుపల్లి గ్రామాల్లో ఎన్నికల రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు, నిరుద్యోగులు, రైతులు చాలా నష్టపోయారన్నారు.రుణమాఫీ,దళితబంధు,బీసీ బంధు పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కేసీఆర్ ప్రభుత్వం మోసం చేశారన్నారు. మాయమాటలతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న దొరలకు ఓటుతో బుద్ధి చెప్పి కుటుంబ పాలనకు చరమ గీతం పాడాలన్నారు.బాంచన్ బతుకులు పోయి బహుజనుల రాజ్యం తేవాలని చెప్పారు. గ్రామాల్లోని ప్రతి యువత,ప్రజలు ఆలోచించి సంక్షేమానికి పాటుపడే వారిని గెలిపించాలని కోరారు.గ్రామాల్లోకి కుల సంఘాల సభ్యులకు జీవిత బీమా అందిస్తానని తెలిపారు. సిద్దిపేటలో సుమారు లక్ష మంది బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో మోసపోయిన బాధితులు ఉన్నారన్నారు. బాధితులు మరోసారి బిఆర్ఎస్ కు ఓటు వేసి మోసపోవద్దన్నారు.నవంబర్ 30న ఏనుగు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ సొంతగూటికి చేరారు ఇటీవల కాలంలో నర్సాపూర్ లో సీఎం కేసిఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే అయితే శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ల సమక్షంలో తిరిగి ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నాయకులు మల్లేశం, ఆంజనేయులు గౌడ్, హకీం, సుదర్శన్ గౌడ్, మల్లేశం గౌడ్, ఉదయ్ కుమార్ ,వినోద తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాదించాలంటూ మెదక్ చర్చిలో పాస్టర్ల ప్రత్యేక ప్రార్ధనలు



మెదక్ మేజర్ న్యూస్:సంగారెడ్డి బీఆర్ ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ విజయం సాదించాలంటూ సంగారెడ్డి పాస్టర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన సి ఎస్ ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో సి ఎస్ ఐ చర్చిలో సంగారెడ్డి నియోజకవర్గ పాస్టర్లు ఆ నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని పాస్టర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది పాస్టర్ ల తో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి బీఆర్ ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ఈ సారి భారీ మెజారిటీ తో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అంతే కాకుండా మా ప్రాంత పాస్టర్ లు,క్రిస్టియన్ లు ఓట్లు వేసి గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్,అమృత్ రాజ్, కుమార్, సమ్మయ్య, డేనియల్ రాజ్ జాన్ భాస్కర్, జైపాల్, ప్రవీణ్ అనిల్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆపద్బాంధవులకు నేషనల్ అవార్డు..!



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను పనంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడే 108 సిబ్బంది సేవలకు నేషనల్ సేవియర్ అవార్డును అందించటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గత ఏప్రిల్ 5 న రంగనాయక సాగర్ లో పనులు చేసుకునే ప్రేమ్ నాథ్ యాదవ్,కవితకుమారి దంపతుల 23 రోజుల కుమార్తెకు స్నానం చేపిస్తున్న క్రమంలో నీళ్లు మింగి అపస్మారక స్థితికి చేరుకుంది.వెంటనే స్థానికులు 108 కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటి అశోక్, పైలట్ వెంకట్ లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న పసికందుకు సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించారు.ఆపద సమయంలో వెంటనే స్పందించి ప్రాణాలను రక్షించిన అశోక్,వెంకట్ లకు నేషనల్ అవార్డు ప్రకటించగా జీవీకే సంస్థ చైర్మన్.. జీవీకే కృష్ణ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అవార్డును అందుకున్నారు.తాము అందించిన సేవలకు పాప ప్రాణాలు దక్కడం,అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని అశోక్,వెంకట్ లు తెలిపారు.

సూర్య

శనివారం 25
నవంబర్ 2023

# ఏ వార్డుల్లో చూసిన దుర్గంధం

- సీసీ రోడ్ల డ్రైనేజీ సరిగా లేదు..
- పేరుకే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పున్నారు..
- జగ్గారెడ్డి చదువుకున్న కాలేజీ ముందర డ్రైనేజీ కనబడటం లేదా..

: బిజెపి అభ్యర్థి పులిమామిడి రాజు.







సంగారెడ్డి మేజర్ న్యూస్ : పట్టణంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా 4,6,7,8,9,10,23,25,26,27,28,29వార్డులో గెలుపే లక్ష్యంగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో సంగారెడ్డి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ బిఆరెస్ పార్టీ అభ్యర్థులకు ఇద్దరికి అవకాశం ఇచ్చారు కానీ అభివృద్ధి శూన్యమని సంగారెడ్డి పట్టణంలో ఇప్పటికి అండర్గ్రౌండ్ డ్రైనేజీ సమస్య మరియు డంపింగ్ యార్డ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జగ్గారెడ్డి గొప్పలు చెప్తారు ఎక్కడుంది అభివృద్ధి తాను చదువుకున్న కాలేజ్ ముందర డ్రైనేజీ తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అది కనబడడం లేదా నాయకులకు మండిపడ్డారు. బి ఆర్ఎస్ కాంగ్రెస్ రెండు దోచుకొని దాచుకొని పార్టీలని ఎద్దేవా చేశారు.

బంగారు తెలంగాణ అని చెప్పి బిఆరెస్ పార్టీ నాయకులకు కాంట్రాక్టులు ఇచ్చి వారి ఇండ్లు మాత్రమే నింపుకున్నారని గత పాలకులు బీసీ ఎస్సీ ఎస్టీ లకు అనేక తీవ్రమైన అన్యాయం జరిగిందని రైతులకు ధరణి తెచ్చి బిదప్రజల భూమిలను గుంజుకున్నారని కోటి ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి బిఆరెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని ఈ సారి రాష్ట్రములో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీకి అవకాశం ఇచ్చి డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పడే విధంగా అలాగే సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలనీ పేర్కొనడం జరిగింది. . ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొండాపూర్ జగన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట, చంద్ర శేఖర్ , మెదక్ పార్లమెంటు సభ్యులు కోవూరి సంగమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, త్రీమెన్ కమిటీ మెంబర్ యం.విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు వేణు మాధవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హన్మంతు రెడ్డి, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు రవి శంకర్, కొండాపూర్ మండల అధ్యక్షులు సాయి, కౌన్సిలర్ మాణిక్ రావు, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, సదాశివపట మండల అధ్యక్షులు అంబదాస్,జనసేన నాయకులు సాకేత్, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, మోహన్ రెడ్డి, మోగులయ్య, విజయ్ , వెంకన్న, అశోక్ , బియంస్ నాయకులు శ్రావణ్, గోవర్ధన్ , హన్మంతు, బంటు రవి, బల్లెం సతీష్ , సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అజయ్, సీనియర్ నాయకులు పోల వెంకట్, ఓ బీ సి మోర్చ కార్యదర్శి శ్రీశైలం యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సారా కృష్ణ, గీతా సెల్ అధ్యక్షులు కృష్ణ గౌడ్ , మండల అధ్యక్షులు అంబదాస్, కొండాపూర్ మండల అధ్యక్షులు సాయి కుమార్ , కే సత్యనారాయణ గౌడ్,, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి, ప్రసాద్ గౌడ్, ప్రకాశం గారు, రాజేందర్, వేణు బూత్ అధ్యక్షులు రామచందర్, అనిల్ గౌడ్, ఆంజనేయులు, డాన్ శివ, నందు, ఆంజనేయులు, ప్రవీణ్ గౌడ్, హరీష్ నామ, కడాలి నటరాజ్ , పిట్టల రమేష్, లింగం,చిద్రుప్ప మహేష్ ప్యాట మల్లేశం, బీజేపీ నాయకులు స్వరూప కంది మల్లేష్, గుండు వెంకన్న యాదగిరి దీపక్ బజాజ్, పిఎంఆర్ యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్, రాగం అనిల్, రవికుమార్, సురేష్, రవి, శ్రీనివాస్, నందు, మెట్టు బస్వరాజ్, మాదాస్ పరమదాసు, హీరాలాల్, పవన్, లక్ష్మణ్, గుణాకర్, వెంకట్, చిన్న, సాయి, పద్మ మాణిక్యం, రామన్న, అంజనేలు, సురేష్, భువన్, శ్రీకాంత్, మాణిక్యం, శ్రీనివాస్, వేణు, నాగ రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

– మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర

నియోజకవర్గ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ గర్జన



అందోల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. శుక్రవారం ఆందోల్ నియోజకవర్గం చౌటకూర్ మండల్ సుల్తాన్పూర్ లో జరిగిన తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ గర్జన సభలో పాల్గొని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఐఏఎస్ అధికారి బిశ్వాల్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 1,92 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని త్వరలో పూర్తి చేయాలని సూచించారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గ్రూపులో దరఖాస్తులు తీసుకొని పరీక్షల నియమాకాల సమయంలో పేపర్ లీకేజీలు చేసి నిరుద్యోగుల కడుపు కొట్టారని నిరుద్యోగుల పాపం టిఆర్ఎస్ ప్రభుత్వంకు తగులుతుందన దామోదర్ తీవ్రంగా విమర్శించారు. గత పది సంవత్సరాలుగా ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, సాగునీరు ఇస్తానని కాళేశ్వరం నాసిరకం కట్టి, అటు రైతుల, ఇటు నిరుద్యోగుల నోట్లో మన్ను కొట్టాడని వచ్చే ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి చుక్కలు చూపించాలని నిరుద్యోగ యువకులకు దామోదర్ పిలుపునిచ్చారు. 2016 నుండి 2023 వరకు 18సార్లు గ్రూపు పరీక్షలు నిర్వహించి పేపర్ లీకులు చేశారని దాంతో ఉద్యోగ నియమాకాలు ఆగిపోయాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు కేసీఆర్ ప్రజలను మోసం చేయడానికి పథకాలు పెడతాడు అని ఎన్నికల అనంతరం బిచానా ఎత్తేసి ఫామోజులో పండుకుంటాడని దామోదర్ రాజనర్సింహతీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, స్థానిక నియమకాలలో స్థానికులకే సగం శాతం కేటాయిస్తామని, ఉద్యోగ క్యాలెండర్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని దామోదర్ తెలిపారు. ఈనెల 26వ తేదీ ఆదివారం కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ జూపూడి వస్తున్నందున నిరుద్యోగ యువకులు బహిరంగ సభకు వచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, మండల, గ్రామ శాఖల నిరుద్యోగ సంఘాల నాయకులు ,నిరుద్యోగులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి..



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలం లోని బీఆర్ఎస్ మామిడిపల్లి సర్పంచ్ పీ.రాములు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు..జగ్గారెడ్డి సమక్షంలో కంది మండలం కాశిపూర్ గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ చంద్రయ్య, కాశిపూర్ బీఆర్ఎస్ యూత్ గ్రామ ప్రెసిడెంట్ ఆజ్గర్ మరియు మైనారిటీ ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ అసైన్డ్ భూములు ఎవరు లాక్కున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి ఇప్పించేస్తాము.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లో సోనియామ్మ చెప్పిన 6 గ్యారెంటీ లు అమలు చేస్తాము గ్యాస్ 500 రూపాయలకే ఇస్తాము. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన ఆర్టీసి బస్ లో ఫ్రీ

ఇంటి ఖర్చుల కోసం నెలకు 2500 రూపాయలు 200 యూనిట్ లవరకు కరెంట్ ఉచితం.పిల్లల చదువుకోసం 5లక్షలు.. ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల వరకు ట్రీట్మెంట్..పావుల వడ్డీకే మహిళలకు రుణాలు.. ఏకకాలంలో రైతులకు 2 లక్షల రైతు రుణమాఫీ రైతు పంటకు గిట్టుబాటు ధర,500 బోనస్ రైతు పంటకు ఏడాదికి 15000వేలు, కౌలు రైతుకు 15 వేలు, రైతు కూలి కి 12వేలు. ఇందిరమ్మ ఇంటి కోసం భూమి లేని వారికి భూమి ఇస్తాము. ఇండ్లు కట్టుకోడానికి ఎస్సి, ఎస్టీ లకు 6లక్షలు, ఇతర అన్ని కుల మతాల వారైకి 5లక్షలు..1తులం బంగారం ఇస్తా..ప్రభుత్వం లేదు కాబట్టి రాలేదు.. పనులు చేయలేకపోయిన. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్ని పనులు అవుతాయి. పేద, మధ్య తరగతి వారికి ఆర్థిక భారం కాకుండా స్కీమ్ లు ఉన్నాయి.. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల జీవితాలను నాశనం చేసింది కేసీఆర్ కదా!

- కారుకు ఓటు వేస్తే సారాకు వేసినట్లే
- బీజేపీ మీడియా సెల్ సభ్యురాలు మౌనిక సుంకర

మెదక్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థుల జీవితాలను నాశనం చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్ కదా అని బీజేపీ మీడియా సెల్ సభ్యురాలు,న్యాయవాది మౌనిక సుంకర అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మహిళ సమ్మేళనం ను జి కె ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ మీడియా సెల్ సభ్యురాలు మౌనిక సుంకర, మెదక్ బిజెపి అభ్యర్థి పంజా విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ మీడియా సెల్ సభ్యురాలు మౌనిక సుంకర మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన లో ఇప్పటి వరకు ఎలాంటి అవినీతికి అక్రమాలకు పాల్పడలేదని అన్నారు. కానీ మన ముఖ్యమంత్రి రాష్ట్రంలో కుటుంబ పాలన సాగిస్తూ రాష్టాన్ని దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి పదవులు ఇస్తే వాటికి న్యాయం చేయకుండా ముఖ్యమంత్రి కూతురు కవిత సారా దందా చేస్తూ లిక్కర్ మాఫియాగా మారిందన్నారు. ఈ ఎన్నికల్లో కారుకు ఓటు వేస్తే సారా కు వేసినట్లే అని కావున నిజాయితీగా పనిచేసే ప్రధాని నరేంద్ర మోడీ కమలం గుర్తుకు ఓటువెయ్యాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మెదక్ లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండ వీణ తో పాటు తదితరులు ఉన్నారు.

# ఎన్నికలపుడు వచ్చే నాయకుడు కావాలా

## జనంలో ఉండే నాయకుడు కావాల..!

-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

-మండల కేంద్రంలో ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ఎన్నికల ప్రచారం

-వర్షంతో రద్దయిన మంత్రి హరీష్ రావు రోడ్ షో



బెజ్జంకిసూర్యన్యూస్: గతంలో 50 ఏళ్లు పాలించి ఎలాంటి అభివృద్ధి చేయలేని కాంగ్రెసోల్లు మళ్లీ ఒక్కఛాన్స్ అని వస్తున్నారని.వారికి ఒక్క అవకాశం ఇస్తే మళ్లీ 50 ఏళ్లు వెనక్కి పోతామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు.శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ఎన్నికల ప్రచారంలో బోయినిపల్లి వినోద్ కుమార్ పాల్గొని మాట్లాడారు.ఎన్నికల సమయంలో చుట్టపుచూపుగా వచ్చే నాయకులు కావాల,నిత్యం మన మధ్య ఉండే రసమయి బాలకిషన్ కావాలా ప్రజలు ఆలోచించాలని వినోద్ కుమార్ కోరారు.2014 కంటే ముందు బెజ్జంకి మండలం ఏ విధంగా ఉందో.. ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి జరిగిందో గుర్తించి ప్రజలు ఓటు వేయాలన్నారు.రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మంజూరు చేసిన రూ.126 కోట్ల నిధులతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా జీవనం సాగిస్తున్నారని. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అధికారం అందించాలని,ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలి విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.సీఎం కేసీఆర్,మంత్రి హరీష్ రావు సహకారంతో రాబోయే రోజుల్లో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.అన్నపూర్ణ జలాశయం ద్వారా సాగునీరు అందించి ఏడాదిలో రైతన్నలకు మూడు పంటలు సాగు చేరుకునేలా శాయశక్తులా కృషి చేశానని.. అధికారం కోసం కుట్రలు పడుతున్న కాంగ్రెస్ పార్టీకి మండల ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే రసమయి కోరారు. తెలంగాణలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని.మళ్లీ మేం అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ సన్నబియ్యంతో పాటు సిలిండర్ రూ.400 కే అందిస్తామని,గృహాలక్ష్మి,సౌభాగ్య లక్ష్మి పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.పింఛన్లను రూ.5 వేలకు పెంచుతామని చెప్పారు.కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత,ఎఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, అయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజలు హాజరయ్యారు.

**రద్దయిన మంత్రి హరీష్ రావు రోడ్ షో...**

మానకొండూర్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్ రావు పర్యటన ఖరారవడంతో మండల బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పర్యటన సమయానికి వర్షం కురియడంతో మండల కేంద్రంలో తలపెట్టిన మంత్రి హరీష్ రావు రోడ్ షో కార్యక్రమం రద్దయింది.

# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

-సర్పంచ్ల మండల ఫోరం
-అధ్యక్షుడు రాచర్ల నరేష్ గుప్తా
-చాట్లపల్లిలో ఇంటింటి ప్రచారం



జగదేవపూర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చేది ముచ్చటగా మూడోసారి గులాబీ సర్కార్ అధికారంలోనికి రానున్నదని చాట్లపల్లి సర్పంచ్ ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్ అన్నారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు . అనంతరం వారు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జరగబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గత పది సంవత్సరాల కాలంలో జరిగినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. అంతేకాకుండా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారాన్ని చేపట్టిన కాలంలో ఎన్నో రకాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందిందని వాటిలో భాగంగా రైతుబంధు ,రైతు బీమా, షాదీ ముబారక్ ,కళ్యాణ్ లక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ,బీసీ బంధు, ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కే సాధ్యమైందని దేశంలోనూ ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వారు అన్నారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి వారికి ఓట్లు వేస్తే ఇక గ్రామాలు చిమ్మ చీకట్లో ఉంటాయని తెలియజేశారు .బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కేవలం చిత్తుకాగితాలకే పరిమితం తప్ప ఏ ఒక్కటి అమలు కావని ఎద్దేవాచేశారు. ఆ పార్టీ మతతత్వ పార్టీ అని అన్నారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు .రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కి లక్ష ఓట్ల పై మెజారిటీతో గెలిపించి గజ్వేల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి జరిగేలా వారిని గెలిపించుకోవాలని 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వారిని గెలిపిస్తాయని అన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ప్రభుత్వ ఉద్యోగులు



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : ఎన్నికల పోలింగ్ విధులను నిర్వహిస్తూ జిల్లాలోని 4 నియోజకవర్గాల పరిధిలో ఓటు హక్కును కలిగి ఉన్న 1875 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఈనెల 23 సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఓటు ఉండి ఇతర జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న 2101 మంది ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా వారు పనిచేస్తున్న జిల్లా కలెక్టర్లకు పోస్టల్ బ్యాలెట్స్ ను పంపించామని అన్నారు. అలాగే సిద్దిపేట జిల్లాలో ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులుగా ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓటును కలిగి ఉండి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు నేడే సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొల్కూర్ ప్రవీణ్ను గెలిపించండి

ఇంటింటి ప్రచారం చేసిన బిఎస్పి నాయకులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలో బీఎస్పీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ అభ్యర్థి కొల్కూరు ప్రవీణ్ నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సంక్షేమం కోసం పోరాడే నాయకుడని స్థానికంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలను చైతన్య పరుస్తూన్న వ్యక్తి అని కొనియాడారు.గెలిపే లక్ష్యంగా పనిచేసే భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటిట ప్రచారం



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి మద్దతుగా శుక్రవారం నాడు ఆ పార్టీ నాయకులు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆయనకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ఈసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఓటు వేసి రాజి రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు, తోపాటు ఆయా గ్రామాల గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం



మునిపల్లి, మేజర్ న్యూస్ : మండలంలో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్నికల ప్రచారం ప్రతి గడప గడపకు నిర్వహిస్తూ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, రైతు భీమా, రైతు బంధు, పించన్ లు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా చిన్నచేల్మేడ గ్రామ సర్పంచ్ విజయ భాస్కర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ ను కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో సంక్షేమాలు పథకాలు కెసిఆర్ ద్వారా ఇంటింటికి చేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఒగ్గుమోహన్, ఎంపీటీసీ రాజశేఖర్, ఎఎంసి. డైరెక్టర్ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ  అధ్యక్షుడైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో బీఎస్పీ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో మరియు యావపూర్ గ్రామ నాయకుల ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, మండల ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి బుగ్గ స్వామి మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడు ఏ రాజకీయ పార్టీ కూడా బీసీలకు 60 శాతం సీట్లు కేటాయించలేదు చరిత్రలో లేని విధంగా బీసీలకు 60 శాతం సీట్లు కేటాయించి బీసీలకు రాజ్యాధికారాన్ని కట్టబెడుతుంది, ఈ విషయాన్ని బీసీ యువత మరియు నాయకుల గమనించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారి నాయకత్వంలో బి ఎస్ పి పార్టీ తో కలిసి నడుస్తారని కోరుతున్నాను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తకు బిఎస్పి పార్టీ తలుపులు తెలిసే ఉంటాయి. డబ్బులు కొట్టిన చేతులతో డాలర్లు సంపాదించాలి, కుండలు చేసిన చేతులతో కోర్టు సంపాదించాలి, తాటికల్లు గీసిన చేతులతో రాకెట్లు నడపాలి, గొర్లుగాచిన చేతులతో రాజాధికారాన్ని మార్చాలి, ఇది కేవలం ఒక బిఎస్పి పార్టీ సాధ్యమవుతుంది. ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉచిత విద్య,ఉచిత వైద్యం, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రతి సంవత్సరం జాబ్

# రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్సే..!

- కేసీఆర్ జిమ్మి కులకు మోసపోకండి
- ఎన్నికల ప్రచారంలో ఎ. చంద్రశేఖర్





జహీరాబాద్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీయేనని, స్వయంగా కేసీఆర్ జహీరాబాద్ సభ సాక్షిగా బిఆర్ఎస్ ఓటమిని ఒప్పుకున్నారని జహీరాబాద్ కాంగ్రెస్ ఏమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం వస్తున్నా.. మీ కోసం కార్యక్రమంలో భాగంగా కోహిర్ మండలం పరిధిలోని మద్రి,గురుజువాడ, రాజనెల్లి,పిచారగడి, పిచారగడి తండా, మాచిరెడ్డిపల్లి, ఖానాపూర్, కొత్తూర్(కె), సజ్జపూర్, దిగ్వాల్, చింతలగట్టు, కొత్తూర్ (డి), కవేల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... తను పుట్టిన ఈ గడ్డ రుణం తీర్చుకునేందుకు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని అన్నారు. నిన్నటి కేసీఆర్ సభను చుస్తేనే అర్థం అవుతుంది. జహీరాబాద్ ప్రజలు బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. జహిరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ తన ఓటమిని ఒప్పుకున్నారని గుర్తు చేశారు. జహిరాబాద్ లో కాంగ్రెస్ పార్టీయే గేలుస్తుందని, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులపై చిత్త శుద్ధి ఉంటే ఒకే దఫాలో రుణ మాఫీ చేసేవారని, కేవలం రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. రైతులపై చిత్తశుద్ధి లేని బిఆర్ఎస్ నాయకులు ఇక్కడి చెరుకు రైతుల సమస్యలపై, షుగర్ ఫ్యాక్టరీ, నారింజ ప్రాజెక్టులపై ఒక్క మాట కుడా పలకలేదని ఇక్కడి ఎమ్మెల్యేకు, కేసీఆర్ కు రైతులపై చిత్తశుద్ధి లేదన్నారు. రైతుల సమస్యలపై మాట్లాడని, మాణిక్ రావును గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత హరీష్ తీసుకుంటాడని కేసీఆర్ సభలో చెప్పారని పేర్కొన్నారు. మాణిక్ రావు గెలిస్తే ఎవ్వరో అభివృద్ధికి బాధ్యత తీసుకొల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. జహీరాబాద్ ప్రాంతా ప్రజలు ఆవకాశం కల్పించి, ఆశీర్వాదించాలని, ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని చంద్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి, అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు. కేసీఆర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న భూములను అమ్ముకున్నాడని విమర్శించారు. మరో సారి కేసీఆర్ కు అధికారం ఇస్తే జహీరాబాద్ భూములను అమ్ముకునేందుకు హరీష్ రావు తో కుట్రలు చేస్తున్నారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ప్రతి నెల రూ. 2500వేలు అందిస్తామని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఆటోడ్రైవర్ లకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని అన్నారు. ఆడ బిడ్డల పెల్లి కానుకగా లక్షా రూపాయలు తులం బంగారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు రాంలింగారెడ్డి, ఎంపీటీసీలు సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద వధువు వివాహానికి చేయూత

రాయపోల్/దౌల్తాబాద్; మేజర్ న్యూస్:పేదరికంతో కుటుంబాన్ని పోషించడానికి రెక్కలు ముక్కలు చేసుకుంటూ రోజులు గడిపే నిరుపేద కుటుంబానికి ఆడపిల్ల వివాహం చేయడానికి నానా అవస్థలు పడుతున్నారని అలాంటి నిరుపేద వధువు వివాహానికి చేయూతనందించి తన వంతు సహాయం చేయడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో నిరుపేద వధువు వేంపల్లి శిరీష వివాహానికి బియ్యం,పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన వేంపల్లి లక్ష్మి-భూపాల్ దంపతుల కూతురు శిరీష వివాహానికి 50 కిలోల బియ్యం, పెళ్లి కూతురికి పట్టు వస్త్రాలు అందజేయడం జరిగిందన్నారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో కూతురు వివాహం చేయడానికి అనేక ఇబ్బందులు వారికి ఉన్న కొద్దిపాటి భూమిని కూడా అమ్మేసి కూతురు శిరీష వివాహం చేద్దామని, అలాంటి దిన పరిస్థితిలో ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ప్రస్తుత కాలంలో సాహసోపేతంగా మారిందన్నారు.నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడానికి ఎస్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వేంపల్లి కాంతమ్మ, రాజు,రమాదేవి,కల్పన,బాలమణి,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీతోనే దేశ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కొనాయిపల్లి గ్రామ సర్పంచ్ ప్రభావతి నర్సింలునియోజకవర్గ అభివృద్ధి కోరకు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను  అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; మనోరాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ప్రభావతి నర్సింలు నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని కోనాయిపల్లి గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించిన గ్రామ సర్పంచ్ నాయకులు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభావతి నర్సింలు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ప్రశ్నించిన వారిపై తెలంగాణ ద్రోహులుగా ముద్ర వేస్తు పార్టీలో నుంచి తప్పించిన మళ్లీ అదే హుజరాబాద్ లో గెలిచి ఉద్యమకారుడని నిరూపించుకున్నాడు. ప్రజల మనిషి ఈటల రాజేందర్ అలాంటి ఉద్యమకారున్ని కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేసి బిజెపి పార్టీని అధికారంలోకి తేవాలని ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రోజు రోజుకి బీజేపీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను బిజెపి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ప్రజలంతా బీజేపీ వైపు ఉన్నారని, స్వచ్ఛందంగా తరలివచ్చి బీజేపీ లో చేరుతున్నారన్నారు. అవినీతి బీఆర్ఎస్ పార్టీని బొందబెడుతారన్నారు.

# కెసిఆర్‌కు లక్ష మెజారిటీ పక్కా

-సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి
-సర్పంచ్ల మండల ఫోరం
-అధ్యక్షుడు రాచర్ల నరేష్ గుప్తా
-చాట్లపల్లిలో ఇంటింటి ప్రచారం



జగదేవపూర్,మేజర్ న్యూస్. ; తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చేది ముచ్చటగా మూడోసారి గులాబీ సర్కార్ అధికారంలోనికి రానున్నదని చాట్లపల్లి సర్పంచ్ ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్ అన్నారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు . అనంతరం వారు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జరగబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గత పది సంవత్సరాల కాలంలో జరిగినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. అంతేకాకుండా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారాన్ని చేపట్టిన కాలంలో ఎన్నో రకాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందిందని వాటిలో భాగంగా రైతుబంధు ,రైతు బీమా, షాదీ ముబారక్ ,కళ్యాణ్ లక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ,బీసీ బందు, ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కే సాధ్యమైందని దేశంలోనూ ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వారు అన్నారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి వారికి ఓట్లు వేస్తే ఇక గ్రామాలు చిమ్మ చీకట్లో ఉంటాయని తెలియజేశారు .బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కేవలం చిత్తుకాగితాలకే పరిమితం తప్ప ఏ ఒక్కటి అమలు కావని ఎద్దేవాచేశారు. ఆ పార్టీ మతతత్వ పార్టీ అని అన్నారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు .రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కి లక్ష ఓట్ల పై మెజారిటీతో గెలిపించి గజ్వేల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి జరిగేలా వారిని గెలిపించుకోవాలని 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వారిని గెలిపిస్తాయని అన్నారు.